గ్రామాల్లో పింఛన్ వారోత్సవాలు

పాలకోడేరు: ఎన్నికల హామీల అమలులో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ముందున్నారని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. వివిధ వర్గాలకు ఇస్తున్న పింఛన్‌కు అదనంగా 250/- పెంచి, 2750/- ఇస్తున్న సందర్భంగా గురువారం గరగపర్రు, మోగల్లు గ్రామాల్లో జరిగిన పింఛన్ వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు పింఛన్ల సొమ్మును పెంచారన్నారు. అయితే ప్రతిపక్షాలు మంచిని దాచిపెట్టి, ప్రభుత్వం పై దుష్ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. కార్యక్రమంలో సర్పంచ్ ముదునూరి రామకృష్ణంరాజు, ఎంపీటీసీ సభ్యుడు షేక్ పాపాసాహెబ్, మాజీ సర్పంచ్ చింతలపాటి సురపరాజు, కశ్య వెంకట అప్పారావు, వరహావతారం, చింతలపాటి బలరామరాజు, గుంటుపల్లి భాస్కర్ రాజు, ఉప్పలపాటి చెంచయ్య, వాకల సాల్మన్ రాజు, కోడూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. మోగల్లులో నిర్వహించిన కార్యక్రమంలో ఉపసర్పంచ్ పెన్మత్స సీతారామరాజు, ఎంపీటీసీలు కాటూరి శాంతకుమారి పెనుమత్స వెంకటలక్ష్మి, దొడ్డ విసు, బలే చిట్టిబాబు పాల్గొన్నారు.

ఉండిలో..

ఉండి: కన్న బిడ్డల కంటే, రక్తసంబంధీకుల కంటే ఎక్కువ బాధ్యతగా రాష్ట్ర ప్రజలకు సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అండదండగా నిలుస్తున్నారని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. గురువారం ఉండిలోని నాలుగు సచివాలయాల పరిధిలో కొత్తగా పింఛన్ మంజూరైన 75 మంది లబ్ధిదారులకు పింఛన్ అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో పీవీఎల్ మాట్లాడుతూ దేశంలో మరెక్కడా లేని విధంగా ప్రతీ నెల కచ్చితంగా 1న వెలుగు రాకముందే పింఛన్ లబ్ధిదారుడి ఇంటికి వస్తుందని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కమతం సౌజన్య, ఉపసర్పంచ్ గొట్టుముక్కల కల్యాణ్ వర్మ, ఎంపీపీ ఇందుకూరి శ్రీహరినారాయణరాజు, జెడ్పీటీసీ సభ్యురాలు రణస్తుల కనకదుర్గ, పీవీఆర్‌కే ఆంజనేయరాజు, కమతం బెనర్జీ, రాయి సతీష్ పాల్గొన్నారు.


గరగపర్రులో పింఛన్లు పంపిణీ చేస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు


యండగండిలో కొత్త పింఛన్లు పంపిణీ చేస్తున్న నాయకులు

యండగండిలో..

ఒకటి రెండు కాదు కొన్ని లక్షల కుటుంబాల్లో వెలుగులు నింపి వారి జీవితాలను పింఛన్‌లు నిలబెడుతున్నాయని యండగండి గ్రామ సర్పంచ్ గోగులమండ చినకృష్ణమూర్తి, వైస్ ఎంపీపీ దత్తాల సుజారాణి అన్నారు. గురువారం ఉండి మండలం యండగండిలో 24 మంది లబ్ధిదారులకు పింఛన్‌లు అందజేశారు. కార్యక్రమంలో వేణు, ప్రసంగి, టోనీ, సూరమ్మ, వెంకటక్ష్మి, సర్వేశ్వరరావు పాల్గొన్నారు.

కాళ్ల మండలంలో..

కాళ్ల: పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఒక్కరేనని ఎంపీపీ పెనుమత్స విశ్వనాథరాజు, జెడ్పీటీసీ సభ్యుడు పచ్చిగోళ్ల సోమేశ్వరరావులు తెలిపారు. మండలంలో కోపాల్లే, బొండాడపేట, ఎల్ఎన్ పురం, మలావానితిప్ప గ్రామాల్లో వైఎస్సార్ పింఛన్ల కానుక కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా పింఛన్ మంజూరైన లబ్ధిదారులకు పింఛన్ అందించారు. సర్పంచ్ గోళ్ల సత్యనారాయణ, తానంకి నాగరాజు, సాగిరాజు సుబ్బరాజు, బుడి నాగమణి పాల్గొన్నారు.

తాడేరులో...

భీమవరం అర్బన్ : నిరాదరణకు గురవుతున్న అవ్వ తాతలు, వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పింఛన్లు పెంచి అండగా ఉంటున్నారని మాజీ సర్పంచ్ కోమటి రాంబాబు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల యువత అధ్యక్షుడు నామన మహేష్ అన్నారు. భీమవరం మండలంలోని తాడేరు గ్రామంలో గురువారం నూతనంగా మంజూరైన పింఛన్లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ నియోజకవర్గంలో అర్హతే ప్రామాణికంగా ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నారన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను వేగవంతంగా పరిష్కరిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, నియోజకవర్గంలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌కు అండగా ఉందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు గూడపాటి పెద్దిరాజు, బేతపూడి లోకేష్, శిరిగినీడి ప్రసాద్, సంబల దీవి వెంకట సూర్య వినాయక, కార్యదర్శి ఎం.ప్రవీణ్ కుమార్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వీరవాసరంలో...

వీరవాసరం : నవరత్నాల్లాంటి సంక్షేమ పథకాలు అమలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని వీరవాసరం ఎంపీటీసీ వీరవల్లి కనక ఉషారాణి అన్నారు. గురువారం వీరవాసరంలో నూతనంగా మంజూరైన పింఛన్లను గ్రామ కన్వీనర్లు, ఎంపీటీసీల చేతుల మీదుగా లబ్ధిదారులకు అందచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలవుతున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగపర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో శ్రీనివాసరావు, దేవ రాంబాబు, వీరవల్లి రాధాకృష్ణ, గూడూరి కొండ తదితరులు పాల్గొన్నారు.


బొండాడపేటలో పింఛన్లు అందిస్తున్న నాయకులు


తాడేరులో లబ్ధిదారులకు పింఛన్ అందిస్తున్న దృశ్యం


వీరవాసరంలో పింఛన్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

క్లుప్తంగా

జైనుల ఆందోళన


ఎమ్మెల్యే గ్రంధికి వినతిపత్రం ఇస్తున్న జైనులు

సాక్షి, భీమవరం : భారతదేశంలో జైనుల పవిత్ర ప్రార్థన మందిరం, పుణ్యక్షేత్రం సమ్మేధ శిఖర్జీ ప్రాంతాన్ని జార్ఖండ్ రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక ప్రదేశంగా ప్రకటించడాన్ని నిరసిస్తూ దేశవ్యాప్తంగా జైనులు ఆందోళన చేపట్టారు. దీనిలో భాగంగా భీమవరం పట్టణంలో గురువారం జైన్ సంఘం ప్లే కార్డులతో, శాంతియుతంగా ప్రధాన వీధుల గుండా నిరసన తెలియజేశారు. అనతరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. దీనిపై ఆయన మాట్లాడుతూ తక్షణమే జైన్ల ఆవేదన, ఆందోళనను ప్రభుత్వానికి తెలియజేస్తామన్నారు. కార్యక్రమంలో జైన్ సంఘం నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

కోడి పందేలు నిర్వహిస్తే చర్యలు


సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్

కాళ్ల: సంక్రాంతి పురస్కరించుకుని కోడి పందేలు, పేకాట నిర్వహించకుండా చర్యలు తీసుకుంటామని మండల స్థాయి అధికారులు తెలిపారు. గురువారం మండల పరిషత్ కాళ్ల కార్యాలయంలో కోడి పందేల నిర్వహణపై మండలస్థాయి అధికారుల ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. సంక్రాంతి పండుగ సందర్భంగా కాళ్ల మండలంలో కోడి పందేలు, పేకాట చట్ట వ్యతిరేక కార్యకలాపాలు కట్టడి చేయడం గురించి ఈ సమావేశంలో నిర్వహించినట్లు తహసీల్దార్ టీపీ కృష్ణారావు తెలిపారు. గ్రామస్థాయి కమిటీ అధికారులకు తగు సూచనలు, ఆదేశాలు ఇచ్చారు. సమావేశంలో కాళ్ల, ఎంపీడీఓ జి.స్వాతి, కాళ్ల ఎస్సై ఆర్.మల్లికార్జున్ రెడ్డి, ఈఓపీఆర్డీ భాస్కర్‌రావు, ఆర్ఐ కె.రాఘవ మూర్తి రాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రోత్సాహకాల అందజేత

సాక్షి, భీమవరం : విద్య నేర్పిన పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు కృషి చేయడం అభినందనీయమని పీఎస్ఎం పాఠశాల హెచ్ఎం జె.సుధారాణి అన్నారు. పాఠశాల పూర్వ విద్యార్థులైన డి చంద్రకళ, మేఖల విశల పాఠశాలను సందర్శించి రూ.16 వేలు విలువ గల బీరువాను పాఠశాలకు బహూకరించారు. అదే విధంగా పాఠశాలలోని మెరిట్ విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలను అందచేశారు. కార్యక్రమంలో వీఎం రాధాకృష్ణ, పి.చిట్టి కుమారి, ఎంకే మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

చర్చి క్యాలెండర్ ఆవిష్కరణ

సాక్షి, భీమవరం : పట్టణంలోని 21వ వార్డులో ఉన్న ప్రవచన దేవుని సంఘం క్రిస్టియన్ క్యాలెండర్‌ను దళిత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు గంటా సుందర్‌కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బైబిల్ గ్రంథంలో ఉన్న దేవుని వాక్యాలను క్యాలెండర్‌లో పొందుపర్చడం అభినందనీయమని అన్నారు. పాస్టర్ కె.శ్రీధర్, వర్ధనపు పౌలురాజు, బట్టు సతీష్, ఎన్.మోజెస్, సాదె మహేష్ పాల్గొన్నారు.

తూర్పు కాపుల అభివృద్ధికి కృషి

ఆకివీడు: ఆర్థికంగా వెనుకబడి ఉన్న తూర్పు కాపు సామాజికవర్గం సమష్టిగా అభివృద్ధికి కృషి చేద్దామని ఉండి నియోజకవర్గ పరిశీలకులు రౌతు సూర్య ప్రకాశరావు చెప్పారు. స్థానిక సంతపేటలో తూర్పుకాపు సంఘ ముఖ్యనాయకులతో గురువారం సమావేశం జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన మనం సమైక్యంగా ఉంటే ఏదైనా సాధించుకోవచ్చునన్నారు.కార్యక్రమంలో తూర్పుకాపు కార్పొరేషన్ డైరెక్టర్ జగ్గురోతు విజయ్‌కుమార్, మాజీ ఉపసర్పంచ్ బచ్చు కృష్ణ, లంక సూర్యరావు, కౌన్సిలర్లు గేదల అప్పారావు, తిమ్మారెడ్డి మాధవి, మోటుపల్లి కుమారి, రణస్థల మహాంకాళి, బచ్చా అచ్చారావు పాల్గొన్నారు.

విద్యార్థినికి ఆర్థిక సాయం


జ్యోతికి ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

భీమవరం అర్బన్ : అనారోగ్యంతో బాధపడుతున్న విద్యార్థినికి తోటి విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి ఆర్థిక సాయం చేయడం అభినందనీయమని ప్రధానోపాధ్యాయులు బి.వెంకటేశ్వర్లు అన్నారు. అనాకోడేరు గ్రామంలో డీఎన్నార్ జిల్లా పరిషత్ హైస్కూల్లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని గుట్ల జ్యోతి కుమారికి బ్రెయిన్ శస్త్రచికిత్స చేశాక వికటించడంతో తీవ్ర అనారోగ్యంతో బాధపడుతోంది. దీంతో తోటి విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆమెకు రూ.10 వేలు ఆర్థిక సహాయాన్ని గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జ్యోతికుమారి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. దాతలు స్పందించి ఆమెకు సహాయం చేసి ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ గూడపాటి మిల్లన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

డీఎన్నార్‌లో ముగ్గుల పోటీలు


డీఎన్నార్‌లో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

సాక్షి, భీమవరం : సంక్రాంతి సంబరాలను పురస్కరించుకుని డీఎన్నార్ కళాశాలలో ముగ్గుల పోటీలను గురువారం నిర్వహించారు. ఫైన్ ఆర్ట్స్, మహిళా సాధికారత విభాగాల ఆధ్వర్యంలో ఈ పోటీలను నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బీఎస్.శాంత కుమారి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగు వారు ప్రతిష్టాత్మకంగా జరుపుకొనే పండుగలలో ప్రధానమైనది సంక్రాంతి పండుగ అని అన్నారు. పోటీలలో విజయం సాధించిన వారికి బహుమతులను అందజేస్తామన్నారు. కార్యక్రమంలో ఫైన్ ఆర్ట్స్ సమన్వయకర్త టీఎస్‌కే శిరీష, మహిళా సాధికారత విభాగం అధికారి జి.భవాని, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

సీతా పాలిటెక్నిక్ సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు

ప్రతి విద్యార్థికి క్రమశిక్షణ, నిబద్ధత, కష్టపడే తత్వం ఉండాలని సీతా పాలిటెక్నిక్ డైరెక్టర్ డాక్టర్ దశిక సూర్యనారాయణ అన్నారు. బి.సీతాపాలిటెక్నిక్ సిల్వర్ జూబ్లీ ఉత్సవాల సందర్భంగా గురువారం 2కే రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత శిఖరాలకు చేరడానికి చదువే పెట్టుబడి అన్నారు. సమాజానికి ప్రతి ఒక్కరూ తమవంతు సేవను అందించాలన్నారు. అనంతరం కొవ్వాడ హైస్కూల్ వద్ద మొక్కలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డీవీ సుబ్బారావు, కోఆర్డినేటర్లు డి.వెంకటేశ్వరరావు, పి.నాగేశ్వరరావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.


రూ.10.33 లక్షల విరాళాన్ని చెక్కురూపంలో అందచేస్తున్న ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

ఆలయ పునర్నిర్మాణానికి రూ.10.33 లక్షల విరాళం

సాక్షి, భీమవరం : పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సమీపంలో ఉన్న శ్రీ సీతా రామలింగేశ్వర స్వామి పురాతన ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ రూ.10.33 లక్షలు విరాళంగా అందచేశారు. ఆయన క్యాంపు కార్యాలయంలో గురువారం ఆలయ అధికారులకు చెక్కును అందచేశారు. ఈ సందర్భంగా దేవదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ వర్ధినీడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈ ఆలయ పునర్నిర్మాణానికి ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ప్రభుత్వం ద్వారా రూ.కోటి నిధులను మంజూరు చేశారన్నారు. భక్తుల భాగస్వామ్యంగా మూడో వంతు నిధులు రూ.33.33 లక్షలు డిపాజిట్ చేయాల్సి ఉండడంతో, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ స్వయంగా కల్పించుకుని రూ.23 లక్షల వరకు భక్తుల నుంచి సేకరించినట్లు చెప్పారు. మిగిలిన రూ.10.33 లక్షలు తన కుటుంబ సభ్యుల పేరిట ఎమ్మెల్యే ఆలయ నిర్మాణానికి విరాళంగా ఇచ్చారన్నారు. దేవస్థానం తరపున ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌కు, విరాళాలు అందించిన భక్తులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఈవోలు తోట శ్రీనివాసరావు, కిషోర్, ఆలయ పాలకమండలి చైర్మన్ మందారపు శ్యాంసుందర్రావు, తోట భోగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆయుర్వేద వనమూలికల ప్రాధాన్యత గుర్తించాలి


వన మూలికల ప్రాధాన్యతను వివరిస్తున్న శాస్త్రవేత్త డి సుబ్బరాజు

సాక్షి, భీమవరం : ఆయుర్వేద వనమూలికలు వేల సంవత్సరాల నాటి నుంచి మన పూర్వీకులు అందించిన ఆరోగ్య సంపదని ప్రముఖ ఆయుర్వేద వనమూలికల పరిశోధన శాస్త్రవేత్త డి సుబ్బరాజు అన్నారు. భీమవరం ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఆయుష్మాన్ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ప్రాంగణంలో ఉన్న ఆయుర్వేద వనాన్ని ఆయన పరిశీలించి సుమారు 200 రకాలైన అమూల్యమైన వనమూలికలు కళాశాలలో లభించడంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు. అనేక వ్యాధుల నిర్మూలనకు ఇక్కడ ఉన్న మొక్కలు ఎంతగానో దోహదపడతాయన్నారు. కళాశాల ఆధ్వర్యంలో ఆయుర్వేద కళాశాలను కూడా ప్రారంభిస్తే ఈ ప్రాంతానికి ఎంతగానో ఉపయోగపడుతుంది అని చెప్పారు. అనంతరం ఎన్ఎస్ఎస్ యూనిట్ కోఆర్డినేటర్ డాక్టర్ ఆర్ కృష్ణ చైతన్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయుర్వేద నిపుణులు సుబ్బరాజు మాట్లాడుతూ ఇంగ్లీష్ మందులలో సైడ్ ఎఫెక్ట్ ఉండొచ్చు గాని ఆయుర్వేద వనమూలికల్లో ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవన్నారు. ఆయుర్వేద వనమూలికల ప్రాధాన్యతను ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. తమ తమ ప్రాంగణాలలో ఆయుర్వేద వనాలను అభివృద్ధి చేయాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం జగపతి రాజు మాట్లాడుతూ యాజమాన్యంతో సంప్రదించి కళాశాల ప్రాంగణంలో ఆయుర్వేదిక కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యక్షుడు ఎస్వీ రంగరాజు, ఆర్‌అండ్‌డీ డీన్ డాక్టర్ పీఏ రామకృష్ణంరాజు, మ్యాథమెటిక్స్ అండ్ హ్యుమానిటీస్ హెడ్ డాక్టర్ డి వెంకటపతి రాజు, డాక్టర్ ఆర్ కృష్ణ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

8 నుంచి త్యాగరాజ ఆరాధనోత్సవాలు


త్యాగరాజు ఆరాధనోత్సవాల వివరాలు తెలియజేస్తున్న త్యాగరాజు మ్యూజిక్ అకాడమీ సభ్యులు

భీమవరం (ప్రకాశం చౌక్) : త్యాగరాజ స్వామి 175వ వర్ధంతిని పురస్కరించుకుని త్యాగరాజ మ్యూజిక్ అకాడమీ అధ్వర్యంలో ఈనెల 8 నుంచి 12 వ తేదీ వరకు 104వ ఆరాధనోత్సవాలు నిర్వహిస్తున్నట్లు అకాడమీ కార్యదర్శి కారుమూరి ఆదిత్య, ఉపాధ్యక్షుడు గన్నబత్తుల శ్రీనివాస్ తెలిపారు. గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈనెల 8, 9, 10 తేదీల్లో త్యాగరాజ భవనంలోను, 11,12 తేదీల్లో అల్లూరి సీతారామరాజు సాంస్కృతిక కేంద్రంలోను ఆరాధనోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. 8వ తేదీ ఉదయం స్వామివారి ఊరేగింపు, సాయంత్రం వేందంతం రామలింగ శాస్త్రి బృందం 20 మందితో నృత్య రూపకం (నర్తనశాల), 9న కాంచన సిస్టర్స్ వారిచే గాత్రం, 10న వివేక్ సదా శివమ్ వారిచే గాత్రం, 11న దివి లిఖిత సాయి మృదంగం విన్యాసం, మేగిలిచర్ల నాగమణి భగవతారణి హరికథ, 12న త్యాగరాజ స్వామివారి పంచరత్న కీర్తనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో చెరుకువాడ రంగసాయి, చెరుకువాడ వెంకట్రామయ్య తదితరులు పాల్గొన్నారు.

ఈ క్రాప్ నమోదు చేయించుకోవాలి

భీమవరం అర్బన్ : దాళ్వా వరినాట్లు పూర్తయిన రైతులు తమ పొలాలను ఈ క్రాప్ నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి నిమ్మల శ్రీనివాస్ సూచించారు. గురువారం భీమవరం మండలంలోని యనమదుర్రు, గునుపూడి గ్రామాలలోని రైతులకు ఈ క్రాప్ నమోదు వల్ల కలిగే ప్రయోజనాలను ఆయన వివరించారు. ఈ సందర్భంగా ఏవో శ్రీనివాస్ మాట్లాడుతూ మండలంలో సుమారు 11 వేల ఎకరాలలో దాళ్వా సాగుకు శ్రీకారం చుట్టారన్నారు. ఇప్పటి వరకు 600 ఎకరాలలో వరినాట్లు పూర్తయ్యాయని, వారందరికి ఈ క్రాప్ నమోదు చేశామన్నారు. ఆర్‌బీకే సెంటర్లలో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు ఉంటారని వారి ద్వారా ఈ క్రాప్ నమోదు చేయించుకోవాలని కోరారు. ఏవో నిమ్మల శ్రీనివాస్ వెంట అగ్రికల్చర్ సిబ్బంది, రైతులు తదితరులు ఉన్నారు.

ఉత్సాహంగా గడపగడపకు మన ప్రభుత్వం


సంక్షేమ పథకాలు వివరిస్తున్న నియోజకవర్గ పరిశీలకులు రౌతు సూర్యప్రకాషరావు, డీసీసీబీ చైర్మన్ పీవీఎల్

ఆకివీడు: రాష్ట్రంలో పేద కుటుంబాల్లో ఆర్థిక ప్రగతిని తీసుకువచ్చి, వారిని లక్షాధికారిని చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని ఉండి నియోజకవర్గ పరిశీలకులు రౌతు సూర్యప్రకాశరావు చెప్పారు. స్థానిక సంతపేటలో గురువారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సూర్య ప్రకాశరావు మాట్లాడుతూ మూడున్నరేళ్లలో అందించిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటిలో రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షల పైబడి లబ్ధి పొందారని చెప్పారు. సంక్షేమ పథకాలతో పాటు విద్య, వైద్యంకు అధిక ప్రాధాన్యతనిస్తున్నారని చెప్పారు. అలాగే డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంతో సంక్షేమ పథకాల లబ్ధితో పాటు ఆయా ప్రాంతాల్లోని సమస్యలు కూడా వెలుగులోకి వస్తున్నాయన్నారు. కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్‌పర్సన్ జామి హైమావతి, జెడ్పీటీసీ సభ్యుడు వేగేశ్న వెంకట్రాజు, త్రిసభ్య కమిటీ చైర్మన్ కేశిరెడ్డి మురళీ, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ నంద్యాల సీతారామయ్య, డైరెక్టర్లు జగ్గురోతు విజయ్‌కుమార్, మేకా పార్వతి, జి.ధనరాజు, మోటుపల్లి గంగాధరరావు, పుప్పాల పండు, వంగా జ్యోత్స్న, పడాల శ్రీనివాసరెడ్డి, మోరా జ్యోతి, షేక్ హుస్సేన్, అంబటి రమేష్, కుంచాడ బాబ్జీ తదితరులు పాల్గొన్నారు.

లైఫ్ సర్టిఫికెట్లు అందజేయాలి

ఉండి: పింఛన్ తీసుకుంటున్న రిటైర్డ్ ఉద్యోగులు, ఫ్యామిలీ పింఛన్‌దారులంతా లైఫ్ సర్టిఫికెట్‌ను సబ్ ట్రెజరీ కార్యాలయంలో గానీ, ఆన్‌లైన్ ద్వారా గానీ అందజేయాలని రాష్ట్ర రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఉండి, ఆకివీడు శాఖ ఉపాధ్యక్షుడు గాదిరాజు రంగరాజు గురువారం తెలిపారు.ఉండి ఆకివీడు పరిధిలో మొత్తం 908 మంది రిటైర్డ్ ఉద్యోగులు పింఛన్ తీసుకుంటున్నారని వారంతా నేరుగా సబ్ ట్రెజరీ కార్యాలయానికి వెళ్లి గాని లేదా ఆన్‌లైన్‌లో జీవన్ ప్రమాణ్ పోర్టల్ ద్వారా గాని అందజేయవచ్చన్నారు. సబ్‌ట్రెజరీ కార్యాలయంలో ఉచితంగా లైఫ్ సర్టిఫికెట్ జారీ చేస్తారని, అదే పోస్టాఫీస్, మీసేవ కేంద్రాల ద్వారా సమర్పించేవారు రూ.70 చెల్లించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.

మావుళ్లమ్మ ఉత్సవాలకు పటిష్ట ఏర్పాట్లు


ఉత్సవాల నిర్వహణ సమన్వయ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

భీమవరం(ప్రకాశం చౌక్): శ్రీ మావుళ్లమ్మ అమ్మవారి మహోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ నిర్వాహకులకు సూచించారు. గురువారం భీమవరం ఆర్డీవో దాసిరాజు అధ్యక్షతన ఆలయ ప్రాంగణంలో ఉత్సవాల నిర్వాహకులు, పలు శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈనెల 13 నుంచి అమ్మవారి 59వ వార్షిక మహోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు, నిర్వాహకులకు పూర్తి సహాయసహకారాలు అందించేందుకు తొలిసారి ప్రభుత్వ యంత్రాంగం ముందుకు వచ్చిందన్నారు. అమ్మవారి ఉత్సవాలు 28 రోజులపాటు నిర్వహిస్తారని, రెండు తెలుగు రాష్ట్రాలల్లో పలు ప్రాంతాలతో పాటు జిల్లాలో నలమూలల నుంచి భారీగా భక్తులు తరలిరావడం జరుగుతుందన్నారు. ఈనేపథ్యంలో భక్తులకు తాగునీరు, టాయిలెట్స్, వైద్య క్యాంపు తదితర సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా అమ్మవారి ఆలయం ఎదురుగా, రెస్ట్‌హౌస్ రోడ్డు వైపు ఒన్‌వే చేయాలని, పోలీసు అవుట్ పోస్టు ఏర్పాటు చేయాలని పోలీసులకు సూచించారు. అన్నదానం సమయంలో పాసులు మంజూరు చేసే విషయంలో అధికారులు, ఉత్సవ కమిటీ, పాలకమండలి సమన్వయంతో ముందుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్డీవో దాసి రాజు, డీఎస్పీ శ్రీనాథ్, తహసీల్దార్ వై.రవి కుమార్, టౌన్ సీఐ అడబాల శ్రీనివాస్, ట్రాఫిక్ సీఐ దాసు, అగ్నిమాపక జిల్లా అసిస్టెంట్ ఆఫీసర్ సూర్య ప్రకాష్, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ బి.జ్యోతి లక్ష్మీ, దేవస్థాన చైర్మన్ మానేపల్లి నాగన్న బాబు, దేవదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ ఎం.వెంకటేశ్వరరావు, ఈవోలు యర్రంశెట్టి భద్రాజీ, తోట శ్రీనివాసరావు, ఉత్సవ కమిటీ చైర్మన్ రామాయణం గోవిందు తదితరులు పాల్గొన్నారు.

మావుళ్లమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే

ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ గురువారం మావుళ్లమ్మ అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఆయనకు ఆలయ అధికారులు, ధర్మకర్తలు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు రామాయణం సత్యనారాయణ, ముత్యాల రామారావు, గోపిశెట్టి విజయలక్ష్మి, కోయ వెంకటలక్ష్మి, పార్టీ నాయకులు కొట్టి కుటుంబరావు, తోట భోగయ్య, చెల్లబోయిన సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.